క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని శుక్రవారం ఎంపీ సంజీవ్ కుమార్, ఏపీ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరభ్ కుమార్ ప్రసాద్, మహారాష్ట్ర మంత్రి సుధీర్ మునగంటి వార్, రాష్ట్ర మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

సుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి విరాళం



పాకాల: ఆనందగిరి కొండపై 54 అడుగుల సుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి ఊట్లవారిపల్లికి చెందిన బత్తల నాగరాజనాయుడు కుమారుడు బత్తల మౌనిష్(ముకేష్ చౌదరి) రూ.51,116 విరాళంగా అందజేశారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి స్వామి వారి దర్శనం కల్పించారు.

పలువురికి జరిమానా

తిరుపతి లీగల్: తిరుమలలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న కేసుల్లో 27 మందికి రూ.5,400 జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు శుక్రవారం తిరుమల క్యాంప్ కోర్టులో తీర్పు చెప్పారు. తిరుమల వన్‌టౌన్ పోలీసులు 9 మందిపై, టూ టౌన్ పోలీసులు 18 మందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. అలాగే తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడపడం, పబ్లిక్ స్థలంలో డబ్బు పెట్టి పేకాట ఆడడం తదితర నేరాలకు పాల్పడిన పలువురికి 33 కేసుల్లో రూ.45,600 జరిమానా విధిస్తూ తిరుపతి రెండో ప్రత్యేక కోర్టు మెజిస్ట్రేట్ వీఎం శ్రీనివాసులు తీర్పు చెప్పారు.

ఉద్యోగాలకు 11 మంది గేట్ విద్యార్థులు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల, బ్యాంకు ప్రతినిధులు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి భవానీనగర్ సర్కిల్‌లోని గేట్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు 11 మంది ఐసీఐసీఐ బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాలలో శుక్రవారం ఐసీఐసీఐ బ్యాంకు ప్రతినిధులు రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన 11 మందిని ఎంపిక చేశారు. వారిని కళాశాల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రమేష్ అభినందించారు.

ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

తోటపల్లిగూడూరు (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా): తోటపల్లిగూడూరులో శుక్రవారం జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి కథనం మేరకు.. తిరుపతి నగరం మల్లగుంట పంచాయతీ రిక్షా కాలనీకి చెందిన శర్వన్ (45) ద్విచక్ర వాహనంపై సాలిపేట నుంచి తోటపల్లిగూడూరు వైపు వస్తున్నాడు. అదే క్రమంలో తోటపల్లిగూడూరు నుంచి సాలిపేటకు ఇటుకుల లోడుతో ట్రాక్టర్ వచ్చింది. ట్రాక్టర్‌ను తప్పించే ప్రయత్నంలో శర్వన్ దాని వెనుక భాగంలో ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని నెల్లూరు జీజీహెచ్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి



ఆనందరావును సన్మానిస్తున్న తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది

తిరుపతి ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కళాశాలల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ సాంకేతిక విద్య పరిపాలనా ఉద్యోగుల సంఘం (ఆప్టెసా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఆనందరావు తెలిపారు. ఇటీవల ఆప్టెసా రాష్ట్రఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆనందరావును సిబ్బంది శుక్రవారం తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా సత్కరించారు. ఏఓ గురివిరెడ్డి, కళాశాల సూపరింటెండెంట్ యశోదమ్మ, అంజమ్మ, జయచంద్ర, అజయ్‌కుమార్, ఫణీంద్ర, ఉష, హేమకుమార్ పాల్గొన్నారు.

నేడు క్షేత్రపాలకుడికి అభిషేకం

తిరుమల: తిరుమలలోని గోగర్భం సమీపంలో వెలసిన క్షేత్రపాలకుడికి శనివారం మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. రుద్రుడు తిరుమల క్షేత్రానికి పాలకుడు. మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీవారి ఆలయం నుంచి అధికారులు, అర్చకులు క్షేత్ర పాలక శిల వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు సుగంధ ద్రవ్యాలతో క్షేత్ర పాలకునికి అభిషేకం చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

సూర్య, చంద్రప్రభలపై శ్రీనివాసుడి వైభవం



సూర్యప్రభ వాహనంపై నాలుగుమాడ వీధుల్లో ఊరేగుతున్న గోవిందుడు, చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న స్వామి, కళాకారుల ప్రదర్శన

- వైకుంఠాన్ని తలపిస్తున్న శ్రీనివాసమంగాపురం
- అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలో వెలసిన కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శుక్రవారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు స్వామి మహావిష్ణువు అలంకరణలో సూర్యప్రభ వాహనంపై కొలువుదీరి దివ్య కిరణ కాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులకు దర్శనమిచ్చాడు. అంతకుముందు ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేశారు. ఉత్సవ మూర్తిని అలంకార మండపంలోకి వేంచేపు చేశారు. అక్కడ స్వామిని సూర్యప్రభ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారు నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు శ్రీనివాసుడు చంద్రప్రభ వాహనంపై కొలువై తన చల్లని అమృత కిరణాలతో భక్తులను కటాక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు స్వామి వారికి ధూప, దీపాలతో మంగళ హారతులు పట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం ఆలయ డిప్యూటీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గురుమూర్తి, ఏవీఎస్‌ఓ విశ్వనాథం, వీఐ సురేష్ రెడ్డి, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

వెంకన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన శనివారం ఉదయం స్వామి వారి రథోత్సవం, రాత్రి అశ్వవాహన సేవ ఉంటాయి.

కల్పవృక్షంపై సోమస్కందమూర్తి చిద్విలాసం



కల్పవృక్ష వాహనంపై ఊరేగుతున్న సోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారు



అశ్వ వాహనంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం

తిరుపతి కల్చరల్: కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అనంతరం స్నపన తిరుమంజనాన్ని చేపట్టారు. రాత్రి స్వామి అశ్వవాహనంపై ఊరేగు తూ భక్తులను అనుగ్రహించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం పాల్గొని పూజలు చేశారు. ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు మహాశివరాత్రి వేడుకలు

కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 2.30 నుంచి 4.30 గంటల వరకు మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 8 నుంచి 10 గంటల వరకు రథోత్సవం, 10.30 నుంచి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు నంది వాహన సేవ నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వ దర్శనం కల్పిస్తారు. 19వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము 4 గంటల వరకు లింగోద్భ కాల అభిషేకం నిర్వహిస్తారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

కపిలేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా శనివారం ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు హరికథ, 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తి సంగీతం, హరికథ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శివపురాణం ప్రవచనం, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు సంగీత, నృత్య కార్యక్రమాలు జరగనున్నాయి. రాత్రి 9.30 నుంచి 11 గంటల వరకు నృత్య ప్రదర్శన, రాత్రి 11 నుంచి 12.30 గంటల వరకు శివోహం భజన కార్యక్రమలు నిర్వహిస్తారు.

కపిలేశ్వరస్వామి ఆలయానికి రూ.30 వేలు విరాళం



ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న పసుపులేటి శివప్రసాద్

తిరుపతి కల్చరల్: కపిలేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో తిరుపతికి చెందిన పసుపులేటి శివప్రసాద్ రూ.30 వేలు విరాళంగా అందజేశారు. ఆయన చెక్కును శుక్రవారం ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబుకు అందజేశారు.

దాడి హేయమైన చర్య

తిరుపతి ఎడ్యుకేషన్ : ఎస్‌ఈఆర్టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డిపై భౌతిక దాడి హేయమైన చర్య అని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు మద్దెల మునిశారద ఓ ప్రకటనలో ఖండించారు. విద్యా వ్యవస్థలో ఉన్నతాధికారిగా ఉంటూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతాపరెడ్డిపై దాడికి పాల్పడడం పిరికిపంద చర్య అని విమర్శించారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేవాలయాలు సాంస్కృతిక కేంద్రాలు



మన వూరి దేవాలయాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: మన దేవాలయాలు సాంస్కృతిక కేంద్రాలని, అవి అనాదిగా లలిత కళలను పోషించాయని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. రచయిత బత్తనపల్లి మునిరత్నంరెడ్డి రూపొందించిన మన వూరి దేవాలయాలు పుస్తకాన్ని శుక్రవారం ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే భూమన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మానవీయ విలువలున్న మనుషులందరూ దేవుళ్లేనని తెలిపారు. మానవ సేవను అలవరుచుకోవడమే దైవత్వమన్నారు. అమెరికా వైద్యుడు కట్టమంచి ఉమాపతిరెడ్డి మాట్లాడుతూ ఆలయాల చరిత్ర, ప్రాశస్త్యం తదితర విశేషాలతో పుస్తకాన్ని అందించిన రచయిత బత్తినపల్లి మునిరత్నం రెడ్డిని అభినందించారు. అవధాని ఆముదాల మురళి, అధికార భాషా సంఘం సభ్యురాలు డి.మస్తానమ్మ, సంస్కృత వర్సిటీ డీన్ చక్రవర్తి రాఘవాచారి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎ.మంజునాథ్, ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షుడు తమటం రామచంద్రారెడ్డి, సంకల్ప సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.విశ్వనాథరెడ్డి, ఎస్.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేయండి



నూతన అధ్యాపకులకు దిశానిర్దేశం చేస్తున్న వీసీ నాగరాజ రామారావు

చంద్రగిరి: మోహన్‌బాబు యూనివర్సిటీలో చదివే ప్రతి విద్యార్థీ ఉపాధితో బయటకు వెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వీసీ నాగరాజ రామారావు తెలిపారు. ఆయన శుక్రవారం అధ్యాపకులుగా నియమితులైన 120 మందితో దాసరి ఆడిటోరియంలో సమావేశమయ్యారు. ఎంబీయూ నియమాలు, విధి విధానాలు, విద్యా సౌకర్యాలు, క్రమశిక్షణ, విద్యార్థులతో సంబంధాలపై వివరించారు. ఆయన మాట్లాడుతూ ఎంబీయూ ప్రారంభించిన ఏడాదిలోనే 20 నూతన కోర్సులు ప్రారంభించామన్నారు. విద్యార్థికి శిక్షణ, క్రమశిక్షణ, చదువు, సంస్కారం నేర్పించడం తద్వారా సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నదే చాన్సలర్ మంచు మోహన్‌బాబు ఆకాంక్షమని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య సారథి మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడూ జస్టిస్, నాలెడ్జ్, హానెస్టీ, హార్డ్‌వర్క్, డెడికేషన్ తదితరాలు పంచ ప్రాణాలతో సమానంగా చూడాలన్నారు. డీన్లు ప్రసాదరావు, సతీష్, రమణ, గిరిధర్ రెడ్డి, శ్రీనివాసులు, నాగేశ్వర ప్రసాద్, హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

టూర్ ఆపరేటర్ల కోసం ప్రత్యేక పోర్టల్ నిధి

తిరుపతి అలిపిరి: కరోనా సమయంలో తీవ్రంగా నష్టపోయిన ఆతిథ్య రంగానికి పూర్వవైభవం తేవడానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆఫ్ హాస్పిటాలిటీ ఇండస్ట్రీ పేరుతో కొత్త పోర్టల్ నిధిని ప్రారంభించినట్టు భారత పర్యాటక మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సీవీ.శంకర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం స్థానిక ఇండియన్ కలినరి ఇన్‌స్టిట్యూట్‌లో(ఐసీఐ) హోటల్స్, టూర్ ఆపరేటర్స్, ట్రావెల్ ఏజెంట్స్‌కు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ నిధి పోర్టల్ ద్వారా సర్టిఫికేషన్, అక్రిడిటేషన్, బ్రాండింగ్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ ఆర్.రమణప్రసాద్ మాట్లాడుతూ పర్యాటకులు తీసుకునే అల్పాహారం నుంచి బసచేసే హోటల్స్ వరకు టెక్నాలజీపైనే ఆధారపడుతున్నారని చెప్పారు. నిధి పోర్టల్ ఆతిథ్య రంగానికి చెందిన సంస్థలను పర్యాటకులకు చేరువ చేస్తుందన్నారు. ఏపీ టూరిజం అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ లజ్వంతినాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిధి పోర్టల్ ఉపయోగాలు, అందులో నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఏపీ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలక్రిష్ణారెడ్డి, తాజ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ డైరెక్టర్ మనోజ్ మిశ్ర, ఎస్వీయూ ప్రొఫెసర్ ఎం.ప్రయాగ, ఇండియన్ కలినరి ఇన్‌స్టిట్యూట్ అకడమిక్ ఇన్‌చార్జి ఎం.త్రిలోకచంద్ర అతిథులను ఘనంగా సన్మానించారు. తిరుపతి హోటల్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. వెంకయ్య నాయుడు, రఘు, భీమాస్ తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక ప్రాజెక్టుల కార్యకలాపాలపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

తిరుపతి అలిపిరి: ధార్మిక ప్రాజెక్టుల కార్యకలాపాలపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం జేఈవో సదాభార్గవితో కలిసి సమీక్షించారు. ఈవో మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాలతో వార్షిక క్యాలెండర్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మనగుడి, కల్యాణమస్తు, గుడికో గోమాత, అష్టాదశ పురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలు, దాసపదాలు, ఆళ్వార్ల సాహిత్యం, చతుర్వేద హవనాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలు, నియామకాలు, చెల్లింపులు, కళాకారుల సమస్యలపై సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని జేఈవోకు ఈవో సూచించారు. ఈ సమీక్షలో ధార్మిక ప్రాజెక్టుల అధికారి విజయలక్ష్మి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ విభీషణశర్మ, హెచ్‌డీపీపీ ఏఈవో శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి విజయక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను నిలిపేయాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రాజారెడ్డి

తిరుపతి అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పరిగణనలోకి తీసుకుని యువగళం పేరిట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను నిలుపుదల చేయాలని వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి కోరారు. ఆయన శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా లోకేష్ టీడీపీకి సంబంధించిన పథకాలు, ప్రచారం, కరపత్రాలు పంచుతున్నారని తెలిపారు. రాజకీయ ఉపన్యాసం చేయడం వల్ల ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘించే అవకాశం ఉందని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా టీడీపీ మహిళా విభాగం పేరుతో రాష్ట్ర టూరిజం మంత్రి ఆర్కే రోజా ఇంటి వద్ద రాజకీయం చేసిన విషయాలను గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, నగర కార్యదర్శి శ్రీమంతుల రామయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, పెదరాయుడు పాల్గొన్నారు.

ఘనంగా అగస్త్రీశ్వరునికి అన్నాభిషేకం



అన్నాభిషేకంలో అగస్త్రీశ్వర స్వామి వారు

చంద్రగిరి: మండలంలోని స్వర్ణముఖీ నది ఒడ్డున వెలసిన అగస్త్రీశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేపట్టారు. అనంతరం మండప ఆరాధన, కలశ స్థాపన, అఖిలాండం, గణపతి హోమం, పూర్ణాహుతి, రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు మూలవిరాట్‌కు అర్చకులు శాస్త్రోక్తకంగా అన్నాభిషేకం చేశారు. ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి అన్నదానం చేశారు. రాత్రి స్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం 1.30 గంటలకు అగస్త్య మహామునికి అభిషేకంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు రాత్రి నంది వాహనంతో ముగుస్తాయి. అదేవిధంగా చంద్రగిరి ఆర్‌ఎఫ్ రోడ్డులోని శ్యామలాంబ సమేత మల్లేశ్వరాలయం(పుట్టాలమ్మ)లో శివరాత్రి శతాబ్ది ఉత్సవాలను శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు ధ్వజారోహణం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేదికారాధన, శివ సహస్ర నామార్చన, దీక్షా హోమం, మహా మంగళ హారతి నిర్వహించారు. అలాగే శేషాపురంలో శేషాచల లింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఎంపీటీసీ రాజయ్య, సర్పంచ్ రాగిణి, లక్ష్మీ, నాయకులు సాగర్, గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పట్టువస్త్రాలు సమర్పణ



శివాలయంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పాకాల: శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని శివాలయాలకు శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పట్టువస్త్రాలు పంపించారు. వాటిని వైఎస్సార్ సీపీ మండల నాయకులు గాదంకి, కె.వడ్డేపల్లి, అనంతరాయల గుడి, పాలినేనివారిపల్లి, మద్దినాయనపల్లి, మణిపిరెడ్డిపల్లి, సూనినేనివారిపల్లి, పాకాల రాములవారిగుడి, గుట్టపైన శివాలయంలో అర్చకులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, కపిలేశ్వర్‌రెడ్డి, రమేష్, ఎంపీటీసీ శ్యామల, సురేష్, ఈశ్వర్‌రెడ్డి, శ్రీరాములురెడ్డి, గోపి, రెడ్డెప్ప రెడ్డి, నడిపయ్య, శివ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి కల్చరల్: అంగన్‌వాడీ వర్కర్లకు ఫేస్ యాప్‌ను అమలు చేయడం సరికాదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి రాయపునేని హరిక్రిష్ణ తెలిపారు. స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి, చిత్తూరు జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నేతల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గౌరవ వేతనం ఇస్తూ ఫేస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోమని సీడీపీవోలు, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ వర్కర్లపై ఒత్తిడి తీసుకురావడం తగదన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. సర్వీసును బట్టి జీతాలు పెంచాలని, అలాగే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఆర్.జ్యోతి, ఐఎఫ్‌టీయూ చిత్తూరు, తిరుపతి జిల్లాల కార్యదర్శులు సురేంద్రనాథ్, కొత్తపల్లి సుబ్రమణ్యం, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటరత్నం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తరచూ తనిఖీలు



మాట్లాడుతున్న జేసీ డీకే బాలాజీ

తిరుపతి అర్బన్: అంగన్‌వాడీ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని ఇవ్వాలని జేసీ డీకే బాలాజీ ఆదేశించారు. ఆయన శుక్రవారం ఐసీడీఎస్, సివిల్ సప్లయిస్ అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించిన బియ్యం కాకుండా మరో రకం బియ్యం ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ డీలర్లు సకాలంలో డీడీలు కట్టేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ వై.సుమతిని ఆదేశించారు. డీలర్లు కూడా బియ్యాన్ని కార్డుదారులకు సకాలంలో పంపిణీ చేసేలా చూడాలని సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి ఎంవీ ప్రసాద్‌ను ఆదేశించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి పాల్గొన్నారు.

26న మొదలియార్ వివాహ పరిచయ వేదిక

తిరుపతి కల్చరల్: తిరుపతి మొదలియార్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 9.30 నుంచి గాంధీ భవన్ ట్రస్ట్‌లో మొదలియార్ వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్టు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి టి.వెంకటరమణ తెలిపారు. ఆయన శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రెండేళ్ల క్రితం నిర్వహించిన వివాహ పరిచయ వేదిక ద్వారా 45 మొదలియార్ జంటలకు వివాహ సౌలభ్యం కల్పించినట్లు తెలిపారు. ఇప్పుడు మళ్లీ చేపడుతున్నామని, ఆసక్తి గల వారు తమ కుమారుడు, కుమార్తెల రెండు పాస్ ఫొటోలు, జాతకంతో వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివాహ పొంతనాలు పరిచయ వేదిక వద్దే ప్రముఖ జ్యోతిష్యులతో ఉచితంగా చెప్పించనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో పాల్గొనే వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9394840579, 9393367575లో సంప్రదించాలని కోరారు. తిరుపతి మొదలియార్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు భోజరాజు, కార్యదర్శి శశిరేఖ, రవి పాల్గొన్నారు.

జోరుగా టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీలు

తిరుపతి అలిపిరి: టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం సీనియర్ అధికారులకు పలు పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో సీవీఎస్వో నరసింహ కిషోర్ జట్టు విజయం సాధించగా, పీఆర్వో టీ.రవి జట్టు రన్నరప్‌గా నిలిచింది. బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రిన్సిపాల్ సురేంద్ర జట్టు విజయం సాధించగా, డెప్యూటీ ఈవో గోవిందరాజన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. సీనియర్ మహిళా అధికారుల క్యారమ్స్ సింగిల్స్ పోటీల్లో అశ్విని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమకుమారి విజేతగా నిలవగా, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ రన్నరప్‌గా నిలిచారు. క్యారమ్స్ డబుల్స్ పోటీల్లో ఎస్వీ ఆయుర్వేద కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్, ఏపీఆర్‌వో పి.నీలిమ విజయం సాధించగా, సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమకుమారి, డెప్యూటీ ఈవో పద్మావతి రన్నర్స్‌గా నిలిచారు.

బలిజ భవన్ పరిరక్షణకు కమిటీ



బలిజ భవన్ పనులను పరిశీలిస్తున్న బలిజ జేఏసీ నేతలు

తిరుపతి కల్చరల్: బలిజ భవన్ పరిరక్షణకు కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు బలిజ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు బండ్ల లక్ష్మీపతి తెలిపారు. ఆయన శుక్రవారం బలిజ యువజన విభాగం ఆధ్వర్యంలో తిరుపతిలోని బలిజ భవన్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడు తూ బలిజ భవన్ ప్రదేశంలో శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి మోహన్ రంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలం బాలాజీ, ఆళ్వార్ మురళి, ద్వారక, సాకం నాగరాజ్, విజయలక్ష్మి, తిరుమల శెట్టి రవిశంకర్, ఆర్కాట్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని శుక్రవారం ఎంపీ సంజీవ్ కుమార్, ఏపీ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్, మహారాష్ట్ర మంత్రి సుధీర్ మునగంటి వార్, రాష్ట్ర మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

సుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి విరాళం



పాకాల: ఆనందగిరి కొండపై 54 అడుగుల సుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి ఊట్లవారిపల్లికి చెందిన బత్తల నాగరాజనాయుడు కుమారుడు బత్తల మానిష్(ముకేష్ చౌదరి) రూ.51,116 విరాళంగా అందజేశారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి స్వామి వారి దర్శనం కల్పించారు.

పలువురికి జరిమానా

తిరుపతి లీగల్: తిరుమలలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న కేసుల్లో 27 మందికి రూ.5,400 జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు శుక్రవారం తిరుమల క్యాంప్ కోర్టులో తీర్పు చెప్పారు. తిరుమల ఒన్‌టౌన్ పోలీసులు 9 మందిపై, టూ టౌన్ పోలీసులు 18 మందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. అలాగే తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడపడం, పబ్లిక్ స్థలంలో డబ్బు పెట్టి పేకాట ఆడడం తదితర నేరాలకు పాల్పడిన పలువురికి 33 కేసుల్లో రూ.45,600 జరిమానా విధిస్తూ తిరుపతి రెండో ప్రత్యేక కోర్టు మెజిస్ట్రేట్ వీఎం శ్రీనివాసులు తీర్పు చెప్పారు.

ఉద్యోగాలకు 11 మంది గేట్ విద్యార్థులు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల, బ్యాంకు ప్రతినిధులు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి భవానీనగర్ సర్కిల్‌లోని గేట్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు 11 మంది ఐసీఐసీఐ బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాలలో శుక్రవారం ఐసీఐసీఐ బ్యాంకు ప్రతినిధులు రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన 11 మందిని ఎంపిక చేశారు. వారిని కళాశాల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రమేష్ అభినందించారు.

ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

తోటపల్లిగూడూరు (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా): తోటపల్లిగూడూరులో శుక్రవారం జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి కథనం మేరకు.. తిరుపతి నగరం మల్లగుంట పంచాయతీ రిక్షా కాలనీకి చెందిన శర్వన్ (45) ద్విచక్ర వాహనంపై సాలిపేట నుంచి తోటపల్లిగూడూరు వైపు వస్తున్నాడు. అదే క్రమంలో తోటపల్లిగూడూరు నుంచి సాలిపేటకు ఇటుకుల లోడుతో ట్రాక్టర్ వచ్చింది. ట్రాక్టర్‌ను తప్పించే ప్రయత్నంలో శర్వన్ దాని వెనుక భాగంలో ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని నెల్లూరు జీజీహెచ్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి



ఆనందరావును సన్మానిస్తున్న తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది

తిరుపతి ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కళాశాలల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ సాంకేతిక విద్య పరిపాలనా ఉద్యోగుల సంఘం (ఆప్టెసా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఆనందరావు తెలిపారు. ఇటీవల ఆప్టెసా రాష్ట్రఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆనందరావును సిబ్బంది శుక్రవారం తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా సత్కరించారు. ఏఓ గురివిరెడ్డి, కళాశాల సూపరింటెండెంట్ యశోదమ్మ, అంజమ్మ, జయచంద్ర, అజయ్‌కుమార్, ఫణీంద్ర, ఉష, హేమకుమార్ పాల్గొన్నారు.

నేడు క్షేత్రపాలకుడికి అభిషేకం

తిరుమల: తిరుమలలోని గోగర్భం సమీపంలో వెలసిన క్షేత్రపాలకుడికి శనివారం మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. రుద్రుడు తిరుమల క్షేత్రానికి పాలకుడు. మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీవారి ఆలయం నుంచి అధికారులు, అర్చకులు క్షేత్ర పాలక శిల వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు సుగంధ ద్రవ్యాలతో క్షేత్ర పాలకునికి అభిషేకం చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

సూర్య, చంద్రప్రభలపై శ్రీనివాసుడి వైభవం



సూర్యప్రభ వాహనంపై నాలుగుమాడ వీధుల్లో ఊరేగుతున్న గోవిందుడు, చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న స్వామి, కళాకారుల ప్రదర్శన

- వైకుంఠాన్ని తలపిస్తున్న శ్రీనివాసమంగాపురం
- అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలో వెలసిన కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శుక్రవారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు స్వామి మహావిష్ణువు అలంకరణలో సూర్యప్రభ వాహనంపై కొలువుదీరి దివ్య కిరణ కాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులకు దర్శనమిచ్చాడు. అంతకుముందు ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేశారు. ఉత్సవ మూర్తిని అలంకార మండపంలోకి వేంచేపు చేశారు. అక్కడ స్వామిని సూర్యప్రభ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారు నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు శ్రీనివాసుడు చంద్రప్రభ వాహనంపై కొలువై తన చల్లని అమృత కిరణాలతో భక్తులను కటాక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు స్వామి వారికి ధూప, దీపాలతో మంగళ హారతులు పట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం ఆలయ డిప్యూటీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గురుమూర్తి, ఏవీఎస్ఓ విశ్వనాథం, వీఐ సురేష్ రెడ్డి, సూపరింటెండెంట్లు చెంగల్రాయలు, వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

వెంకన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన శనివారం ఉదయం స్వామి వారి రథోత్సవం, రాత్రి అశ్వవాహన సేవ ఉంటాయి.

కల్పవృక్షంపై సోమస్కందమూర్తి చిద్విలాసం



కల్పవృక్ష వాహనంపై ఊరేగుతున్న సోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారు



అశ్వ వాహనంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం

తిరుపతి కల్చరల్: కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అనంతరం స్నపన తిరుమంజనాన్ని చేపట్టారు. రాత్రి స్వామి అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం పాల్గొని పూజలు చేశారు. ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు మహాశివరాత్రి వేడుకలు

కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 2.30 నుంచి 4.30 గంటల వరకు మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 8 నుంచి 10 గంటల వరకు రథోత్సవం, 10.30 నుంచి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు నంది వాహన సేవ నిర్వహించనున్నారు. ఉదయం 5.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వ దర్శనం కల్పిస్తారు. 19వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము 4 గంటల వరకు లింగోద్భవ కాల అభిషేకం నిర్వహిస్తారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

కపిలేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు హరికథ, 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తి సంగీతం, హరికథ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శివపురాణం ప్రవచనం, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు సంగీత, నృత్య కార్యక్రమాలు జరగనున్నాయి. రాత్రి 9.30 నుంచి 11 గంటల వరకు నృత్య ప్రదర్శన, రాత్రి 11 నుంచి 12.30 గంటల వరకు శివోహం భజన కార్యక్రమలు నిర్వహిస్తారు.

కపిలేశ్వరస్వామి ఆలయానికి రూ.30 వేలు విరాళం



ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న పసుపులేటి శివప్రసాద్

తిరుపతి కల్చరల్: కపిలేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో తిరుపతికి చెందిన పసుపులేటి శివప్రసాద్ రూ.30 వేలు విరాళంగా అందజేశారు. ఆయన చెక్కును శుక్రవారం ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబుకు అందజేశారు.

దాడి హేయమైన చర్య

తిరుపతి ఎడ్యుకేషన్ : ఎస్‌ఈఆర్టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డిపై భౌతిక దాడి హేయమైన చర్య అని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు మద్దెల మునిశారద ఓ ప్రకటనలో ఖండించారు. విద్యా వ్యవస్థలో ఉన్నతాధికారిగా ఉంటూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతాపరెడ్డిపై దాడికి పాల్పడడం పిరికిపంద చర్య అని విమర్శించారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేవాలయాలు సాంస్కృతిక కేంద్రాలు



మన వూరి దేవాలయాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: మన దేవాలయాలు సాంస్కృతిక కేంద్రాలని, అవి అనాదిగా లలిత కళలను పోషించాయని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. రచయిత బత్తనపల్లి మునిరత్నంరెడ్డి రూపొందించిన మన వూరి దేవాలయాలు పుస్తకాన్ని శుక్రవారం ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే భూమన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మానవీయ విలువలున్న మనుషులందరూ దేవుళ్లేనని తెలిపారు. మానవ సేవను అలవరుచుకోవడమే దైవత్వమన్నారు. అమెరికా వైద్యుడు కట్టమంచి ఉమాపతిరెడ్డి మాట్లాడుతూ ఆలయాల చరిత్ర, ప్రాశస్త్యం తదితర విశేషాలతో పుస్తకాన్ని అందించిన రచయిత బత్తినపల్లి మునిరత్నం రెడ్డిని అభినందించారు. అవధాని ఆముదాల మురళి, అధికార భాషా సంఘం సభ్యురాలు డి.మస్తానమ్మ, సంస్కృత వర్సిటీ డీన్ చక్రవర్తి రాఘవాచారి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎ.మంజునాథ్, ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షుడు తమటం రామచంద్రారెడ్డి, సంకల్ప సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.విశ్వనాథరెడ్డి, ఎన్.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేయండి



నూతన అధ్యాపకులకు దిశానిర్దేశం చేస్తున్న వీసీ నాగరాజ రామారావు

చంద్రగిరి: మోహన్‌బాబు యూనివర్సిటీలో చదివే ప్రతి విద్యార్థీ ఉపాధితో బయటకు వెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వీసీ నాగరాజ రామారావు తెలిపారు. ఆయన శుక్రవారం అధ్యాపకులుగా నియమితులైన 120 మందితో దాసరి ఆడిటోరియంలో సమావేశమయ్యారు. ఎంబీయూ నియమాలు, విధి విధానాలు, విద్యా సౌకర్యాలు, క్రమశిక్షణ, విద్యార్థులతో సంబంధాలపై వివరించారు. ఆయన మాట్లాడుతూ ఎంబీయూ ప్రారంభించిన ఏడాదిలోనే 20 నూతన కోర్సులు ప్రారంభించామన్నారు. విద్యార్థికి శిక్షణ, క్రమశిక్షణ, చదువు, సంస్కారం నేర్పించడం తద్వారా సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నదే చాన్సలర్ మంచు మోహన్‌బాబు ఆకాంక్షమని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య సారథి మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడూ జస్టిస్, నాలెడ్జ్, హానెస్టీ, హార్డ్‌వర్క్, డెడికేషన్ తదితరాలు పంచ ప్రాణాలతో సమానంగా చూడాలన్నారు. డీన్లు ప్రసాదరావు, సతీష్, రమణ, గిరిధర్ రెడ్డి, శ్రీనివాసులు, నాగేశ్వర ప్రసాద్, హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

టూర్ ఆపరేటర్ల కోసం ప్రత్యేక పోర్టల్ నిధి

తిరుపతి అలిపిరి: కరోనా సమయంలో తీవ్రంగా నష్టపోయిన ఆతిథ్య రంగానికి పూర్వవైభవం తేవడానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆఫ్ హాస్పిటాలిటీ ఇండస్ట్రీ పేరుతో కొత్త పోర్టల్ నిధిని ప్రారంభించినట్టు భారత పర్యాటక మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సీవీ.శంకర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం స్థానిక ఇండియన్ కలినరి ఇన్‌స్టిట్యూట్‌లో(ఐసీఐ) హోటల్స్, టూర్ ఆపరేటర్స్, ట్రావెల్ ఏజెంట్స్‌కు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ నిధి పోర్టల్ ద్వారా సర్టిఫికేషన్, అక్రిడిడేషన్, బ్రాండింగ్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ ఆర్.రమణప్రసాద్ మాట్లాడుతూ పర్యాటకులు తీసుకునే అల్పాహారం నుంచి బసచేసే హోటల్స్ వరకు టెక్నాలజీపైనే ఆధారపడుతున్నారని చెప్పారు. నిధి పోర్టల్ ఆతిథ్య రంగానికి చెందిన సంస్థలను పర్యాటకులకు చేరువ చేస్తుందన్నారు. ఏపీ టూరిజం అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ లజ్వంతినాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిధి పోర్టల్ ఉపయోగాలు, అందులో నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఏపీ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలక్రిష్ణారెడ్డి, తాజ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ డైరెక్టర్ మనోజ్ మిత్ర, ఎస్వీయూ ప్రొఫెసర్ ఎం.ప్రయాగ, ఇండియన్ కలినరి ఇన్‌స్టిట్యూట్ అకడమిక్ ఇన్‌చార్జి ఎం.త్రిలోకచంద్ర అతిథులను ఘనంగా సన్మానించారు. తిరుపతి హోటల్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. వెంకయ్యనాయుడు, రఘు, భీమాస్ తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక ప్రాజెక్టుల కార్యకలాపాలపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

తిరుపతి అలిపిరి: ధార్మిక ప్రాజెక్టుల కార్యకలాపాలపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం జేఈవో సదాభార్గవితో కలిసి సమీక్షించారు. ఈవో మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాలతో వార్షిక క్యాలెండర్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మనగుడి, కల్యాణమస్తు, గుడికో గోమాత, అష్టాదశ పురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలు, దాసపదాలు, ఆళ్వార్ల సాహిత్యం, చతుర్వేద హవనాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలు, నియామకాలు, చెల్లింపులు, కళాకారుల సమస్యలపై సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని జేఈవోకు ఈవో సూచించారు. ఈ సమీక్షలో ధార్మిక ప్రాజెక్టుల అధికారి విజయలక్ష్మి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ విభీషణశర్మ, హెచ్‌డీపీపీ ఏఈవో శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి విజయక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను నిలిపేయాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రాజారెడ్డి

తిరుపతి అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పరిగణనలోకి తీసుకుని యువగళం పేరిట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను నిలుపుదల చేయాలని వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి కోరారు. ఆయన శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా లోకేష్ టీడీపీకి సంబంధించిన పథకాలు, ప్రచారం, కరపత్రాలు పంచుతున్నారని తెలిపారు. రాజకీయ ఉపన్యాసం చేయడం వల్ల ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘించే అవకాశం ఉందని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా టీడీపీ మహిళా విభాగం పేరుతో రాష్ట్ర టూరిజం మంత్రి ఆర్కే రోజా ఇంటి వద్ద రాజకీయం చేసిన విషయాలను గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, నగర కార్యదర్శి శ్రీమంతుల రామయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, పెదరాయుడు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి కల్చరల్: అంగన్‌వాడీ వర్కర్లకు ఫేస్ యాప్‌ను అమలు చేయడం సరికాదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి రాయపునేని హరిక్రిష్ణ తెలిపారు. స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి, చిత్తూరు జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నేతల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గౌరవ వేతనం ఇస్తూ ఫేస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోమని సీడీపీవోలు, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ వర్కర్లపై ఒత్తిడి తీసుకురావడం తగదన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. సర్వీసును బట్టి జీతాలు పెంచాలని, అలాగే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, గ్రాడ్యూటీ ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఆర్.జ్యోతి, ఐఎఫ్‌టీయూ చిత్తూరు, తిరుపతి జిల్లాల కార్యదర్శులు సురేంద్రనాథ్, కొత్తపల్లి సుబ్రమణ్యం, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటరత్నం పాల్గొన్నారు.

26న మొదలియార్ వివాహ పరిచయ వేదిక

తిరుపతి కల్చరల్: తిరుపతి మొదలియార్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 9.30 నుంచి గాంధీ భవన్ ట్రస్ట్‌లో మొదలియార్ వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్టు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి టి.వెంకటరమణ తెలిపారు. ఆయన శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రెండేళ్ల క్రితం నిర్వహించిన వివాహ పరిచయ వేదిక ద్వారా 45 మొదలియార్ జంటలకు వివాహ సౌలభ్యం కల్పించినట్లు తెలిపారు. ఇప్పుడు మళ్లీ చేపడుతున్నామని, ఆసక్తి గల వారు తమ కుమారుడు, కుమార్తెల రెండు పాస్ ఫొటోలు, జాతకంతో వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివాహ పొంతనాలు పరిచయ వేదిక వద్దే ప్రముఖ జ్యోతిష్యులతో ఉచితంగా చెప్పించనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో పాల్గొనే వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9394840579, 9393367575 7లో సంప్రదించాలని కోరారు. తిరుపతి మొదలియార్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు భోజరాజు, కార్యదర్శి శశిరేఖ, రవి పాల్గొన్నారు.

జోరుగా టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీలు

తిరుపతి అలిపిరి: టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం సీనియర్ అధికారులకు పలు పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో సీవీఎస్‌వో నరసింహ కిషోర్ జట్టు విజయం సాధించగా, పీఆర్వో టీ.రవి జట్టు రన్నరప్‌గా నిలిచింది. బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రిన్సిపాల్ సురేంద్ర జట్టు విజయం సాధించగా, డెప్యూటీ ఈవో గోవిందరాజన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. సీనియర్ మహిళా అధికారుల క్యారమ్స్ సింగిల్స్ పోటీల్లో అశ్విని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమకుమారి విజేతగా నిలవగా, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ రన్నరప్‌గా నిలిచారు. క్యారమ్స్ డబుల్స్ పోటీల్లో ఎస్వీ ఆయుర్వేద కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్, ఏపీఆర్‌వో పి.నీలిమ విజయం సాధించగా, సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమకుమారి, డెప్యూటీ ఈవో పద్మావతి రన్నర్స్‌గా నిలిచారు.

ఘనంగా అగస్త్యేశ్వరునికి అన్నాభిషేకం



అన్నాభిషేకంలో అగస్త్యేశ్వర స్వామి వారు

చంద్రగిరి: మండలంలోని స్వర్ణముఖీ నది ఒడ్డున వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేపట్టారు. అనంతరం మండప ఆరాధన, కలశ స్థాపన, అఖిలాండం, గణపతి హోమం, పూర్ణాహుతి, రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు మూలవిరాట్‌కు అర్చకులు శాస్త్రోక్తకంగా అన్నాభిషేకం చేశారు. ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి అన్నదానం చేశారు. రాత్రి స్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం 1.30 గంటలకు అగస్త్య మహామునికి అభిషేకంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు రాత్రి నంది వాహనంతో ముగుస్తాయి. అదేవిధంగా చంద్రగిరి ఆర్ఎఫ్ రోడ్డులోని శ్యామలాంబ సమేత మల్లేశ్వరాలయం(పుట్టాలమ్మ)లో శివరాత్రి శతాబ్ది ఉత్సవాలను శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు ధ్వజారోహణం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేదికారాధన, శివ సహస్ర నామార్చన, దీక్షా హోమం, మహా మంగళ హారతి నిర్వహించారు. అలాగే శేషాపురంలో శేషాచల లింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఎంపీటీసీ రాజయ్య, సర్పంచ్ రాగిణి, లక్ష్మీ, నాయకులు సాగర్, గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పట్టువస్త్రాలు సమర్పణ



శివాలయంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పాకాల: శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని శివాలయాలకు శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పట్టువస్త్రాలు పంపించారు. వాటిని వైఎస్సార్ సీపీ మండల నాయకులు గాధంకి, కె.వడ్డేపల్లి, అనంతరాయల గుడి, పాలినేనివారిపల్లి, మద్దినాయనపల్లి, మణిపిరెడ్డిపల్లి, సూనినేనివారిపల్లి, పాకాల రాములవారిగుడి, గుట్టపైన శివాలయంలో అర్చకులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, కపిలేశ్వర్‌రెడ్డి, రమేష్, ఎంపీటీసీ శ్యామల, సురేష్, ఈశ్వర్‌రెడ్డి, శ్రీరాములురెడ్డి, గోపి, రెడ్డెప్పరెడ్డి, నడిపయ్య, శివ పాల్గొన్నారు.

పబ్లిక్‌నోటీసు

మా కక్షిదారులు 1) బిడ్ల సుబ్రమణ్యం, తండ్రి బిడ్ల పాలముని,డోర్ నెం. 4-35/1, రెడ్డిగుంట, తిరుపతి టౌన్ & మండలం, తిరుపతి జిల్లా మరియు 2) కె.తులసీరామ్, తండ్రి కె. చంగల్రాయులు, డోర్ నెం. 15-127, రెడ్డివీధి, పాతపేట చంద్రగిరి గ్రామం & మండలం, తిరుపతి జిల్లా గార్ల సూచనల మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా, పై మా కక్షిదారులు, 1. గాలి మాధవ నాయుడు, తండ్రి లేట్ వెంకట్రామానాయుడు, వాంపల్లి గ్రామం & పోస్ట్, శ్రీకాళహస్తి మండలం, 2. పంద్ర రవిరాజు, తండ్రి పంద్ర లోకనాథం, నెం.2బి, రమణీయం టవర్స్, గ్రీన్‌హౌస్ రోడ్, ఆర్.ఎ.పురం, చెన్నై మరియు 3. గాలి మధుసూధన్ రావు, తండ్రి లేట్ గాలి వెంకట్రామానాయుడు అను వార్లనుండి 26-02-2018వ సంగన క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తిపై విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు. తరుపరి తిరుపతి 10వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టునందు దావా O.S. No. 51/2022 దాఖలుచేసి సదరు దావా ఆస్తిని ఎవ్వరికీ పరాధీనం చేయరాదని I.A.No. 130/22 అని ఇంజక్షన్ పిటీషన్ దాఖలు పరచి పెండింగ్‌లో వున్నది. ఇప్పుడు సదరు గాలి మాధవనాయుడు వగైరాలు పై విషయమును దాచిపెట్టి, ఆస్తిని విభజించి ఎవ్వరికి వారు అమ్ముటకు అగ్రిమెంట్లు సృష్టించుటకు ప్రయత్నించుచున్నారు. ఆ విధంగా ఎవ్వరికైనను సదరు ఆస్తిపై లావాదేవీలు జరిపిన ఎడల అవి చట్టరీత్యా చెల్లనేరవని అటువంటి వారిపై అనగా అమ్మినవారిపై మరియు కొనుగోలుచేసిన వారిపై మా కక్షిదారులు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటారని పత్రికాముఖంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :- చిత్తూరు డి., శ్రీ బాలాజీ ఆర్.డి., తిరుపతి సబ్ డి., తిరుపతి, శ్రీకాళహస్తి సబ్‌డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలము, వాంపల్లి సర్వేగ్రూపులో చేరిన వాంపల్లి గ్రామ లెక్కదాఖలా సర్వే నెం. 23/1బి.రు నంజ పూరా ఎ.7.80 సెంట్లు మార్పు 3.159 హెక్టార్లు, సర్వేనెం. 23/2రు నంజ పూరా ఎ.1.60సెంట్లు మార్పు 0.648 హెక్టార్లు, వెరశి ఎ.9.40 సెంట్లు గల భూమిలో విక్రయ ప్లాట్ నెంబర్లు 1 నుండి16 వరకు, 19, 21 నుండి 33వరకు, 37నుండి 53 వరకు 55 నుండి 66 వరకు, 68 నుండి 82 వరకు, 85 నుండి 88 వరకు, 91,92, 94 నుండి 99 వరకు, 103 నుండి 110 వరకు, 115 నుండి 126 వరకు, 128, 131 నుండి 152 వరకు గల ప్లాట్స్ మాత్రం. వీటికి గల హద్దులు **తూర్పు** : చక్రపాణి, నాంచారయ్య వగైరాల భూములు, **పడమర**: బలసా చక్రపాణి గారి భూమి, **ఉత్తరం** : పోలి గ్రామమునకు పోవు రోడ్డు, **దక్షిణం** : రామయ్య, ఈశ్వర్ నాయుడు, వెంకటసుబ్బా నాయుడు వార్ల భూమి ఈ మధ్య ఎ.9.40 సెంట్ల గల భూమి పూరా.

ఎ.ప్రతాప్,B.A.,B.L., కె.రాజేష్,B.A.,B.L.,
న్యాయవాదులు, తిరుపతి. సెల్:9440230481, 8142150505

అంగన్‌వాడీ కేంద్రాల్లో తరచూ తనిఖీలు



మాట్లాడుతున్న జేసీ డీకే బాలాజీ

తిరుపతి అర్బన్: అంగన్‌వాడీ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని ఇవ్వాలని జేసీ డీకే బాలాజీ ఆదేశించారు. ఆయన శుక్రవారం ఐసీడీఎస్, సివిల్ సప్లయిస్ అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించిన బియ్యం కాకుండా మరో రకం బియ్యం ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ డీలర్లు సకాలంలో డీడీలు కట్టేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ వైసుమతిని ఆదేశించారు. డీలర్లు కూడా బియ్యాన్ని కార్డుదారులకు సకాలంలో పంపిణీ చేసేలా చూడాలని సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి ఎంవీ ప్రసాద్‌ను ఆదేశించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి పాల్గొన్నారు.

బలిజ భవన్ పరిరక్షణకు కమిటీ



బలిజ భవన్ పనులను పరిశీలిస్తున్న బలిజ జేఏసీ నేతలు

తిరుపతి కల్చరల్: బలిజ భవన్ పరిరక్షణకు కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు బలిజ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు బండ్ల లక్ష్మీపతి తెలిపారు. ఆయన శుక్రవారం బలిజ యువజన విభాగం ఆధ్వర్యంలో తిరుపతిలోని బలిజ భవన్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడు తూ బలిజ భవన్ ప్రదేశంలో శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి మోహన్ రంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలం బాలాజీ, ఆళ్వార్ మురళి, ద్వారక, సాకం నాగరాజ్, విజయలక్ష్మి, తిరుమల శెట్టి రవిశంకర్, ఆర్కాట్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.